
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

మంచిర్యాల
జిల్లా వార్తలు

5

బుధవారం 15 మే 2024



స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎంలు

స్ట్రాంగ్ రూముల్లో భవితవ్యం

- ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత
- ఎన్నికలపై ఎవరి ధీమా వారిదే
- గెలుపోటములపై ప్రజల్లోనూ జోరుగా చర్చ

మంచిర్యాల, మే 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి వివిధ పార్టీల అభ్యర్థుల భవిష్యత్తు స్ట్రాంగ్ రూముల్లో భద్రంగా ఉంది. ఈవీఎంలను ఎన్నికల అధికారులు స్ట్రాంగ్‌రూంలకు తరలించగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనుండగా, అప్పటి వరకు అభ్యర్థుల గెలుపోటములు ఈవీఎంలలో భద్రంగా ఉండనున్నాయి. జిల్లా వ్యాప్తంగా మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అధికారులు 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లోని ఈవీఎంలను సోమవారం రాత్రే స్ట్రాంగ్ రూంలకు తరలించారు.

● ఎవరి ధీమా వారిదే...

లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో గెలుపోటములపై అభ్యర్థులు ఎవరి ధీమాలో వారు ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నువ్వా నేనా అన్న చందంగా పోటీ పడగా, గెలుపోటములపై వారిదైన శైలిలో విశ్వాసంతో ఉన్నారు. ప్రచారంలో భాగంగా తాము కూడగట్టిన ప్రజల మద్దతు ఆధారంగా అన్ని పార్టీల అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. గెలుపుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విశ్వాసంతో ఉన్నారు. పైగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండటంతో వారి మద్దతుతో గెలుపు ఖాయమనే ఆలోచనతో ఉన్నారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే కూడా గెలుపు ధీమాలో ఉన్నారు. మోదీ చరిష్మా తనకు కలిసి వస్తుందని, బీజేపీ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనే భావనతో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సైతం తన గెలుపుపై ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రజల్లో ఇప్పటికీ మంచి పట్టు ఉందనే అభిప్రాయం ఆయనలో కనిపిస్తోంది.

● అభ్యర్థుల్లో పెరుగుతున్న టెన్షన్...

పోలింగ్ సరళిపై అంచనా వేస్తూ గెలుపోటములపై అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ ఒకింత టెన్షన్ వారిలో కనిపిస్తోంది. ఎన్నికల ముందు ఎవరికి వారే ప్రైవేటు సర్వేలు జరిపించిన అభ్యర్థులు, ఎన్నికల తరువాత కూడా పోలింగ్ సరళిపై అంచనాలు రూపొందిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో వార్డుల వారీగా ఇన్‌చార్జిలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ సమీక్షిస్తున్నారు. అయితే అనుకున్న ప్రకారం ఓట్లు పడ్డాయో.... లేదోననే ఆందోళన ప్రస్తుతం అభ్యర్థుల్లో కనిపిస్తుండగా, జూన్ 4న ఎవరి భవితవ్యం ఏమిటో తేలనుంది.

అంతటా ఓట్ల ముచ్చట్లే..

- అంచనాలు వేసుకుంటున్న రాజకీయ పార్టీలు
- ప్రజల్లో సైతం ఎవరు గెలుస్తారోనని చర్చలు
- జూన్ 4న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



బెల్లంపల్లి, మే 14: పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఓట్ల పండగ ఉత్సాహంగా ముగిసింది. వృద్ధుల నుంచి యువకుల వరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు దాదాపు నెల రోజులకు పైగా హోరాహోరీగా ప్రచారం చేశారు. తుది తీర్పు కోసం ఓటర్ల నిర్ణయంపై ఆధారపడ్డారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి ఏడు నియోజకవర్గాల్లో 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. అధికారులు ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. ఈ ఎన్నికల్లో ఎవరు విజేతగా నిలుస్తారో తెలియాలంటే వచ్చే నెల 4వ తేదీ వరకు నిరీక్షించాల్సిందే.

● పోలింగ్ సరళిపై ఆరా

ఎన్నికలు ముగియడంతో ఎక్కడ చూసినా ఏ అభ్యర్థి గెలుస్తాడో అనే ముచ్చట్లే వినిపిస్తున్నాయి. హోటళ్లు, టీస్టాళ్లు, పార్కుల వద్ద, నలుగురైదుగురు కలిసే ప్రాంతాల్లో ఎవరు చూసినా ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడోనని చర్చించుకుంటున్నారు. ఓటర్లే కాకుండా రాజకీయ పార్టీల నేతలు, బరిలో ఉన్న అభ్యర్థులు అంచనాలతో కుస్తీ పడుతున్నారు. ముఖ్య నేతలతో మాట్లాడి పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్నారు. తమ పార్టీకి ఎక్కడెక్కడ ఎన్ని ఓట్లు వస్తున్నాయో అంచనా వేస్తున్నారు. ప్రతికూల పరిస్థితులు అందుకు గల కారణాలను విశ్లేషిస్తున్నారు. మరికొందరు అభ్యర్థులు నియోజకవర్గం మొత్తంగా తమ పార్టీకి వచ్చే మెజార్టీపై లెక్కలు వేసుకుంటున్నారు. కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు వారి గ్రామాల్లో వచ్చే మెజార్టీ గురించి నాయకుల దగ్గర పోలింగ్ సరళిని బట్టి విశ్లేషిస్తున్నారు. ఎవరికి వారే ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఫలించిన పోలీసుల భద్రత వ్యూహం

● జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

బెల్లంపల్లి, మే 14 : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. రామగుండం సీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రణాళికబద్ధంగా బలగాలను మోహరించడంతో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బందోబస్తు చేపట్టారు. పోలీసుల ఐదంచెల భద్రత వ్యూహం ఫలించింది. జిల్లాలో డీసీపీ, ఏఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, వందలాది మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. మూడు కంపెనీల కేంద్ర బలగాలను రప్పించారు. ఆయా ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్యను బట్టి బలగాల మోహరింపును చేపట్టారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌కు క్యూఆర్‌టీ బృందాలను ఏర్పాటు చేశారు. వందకు పైగా మార్గాల్లో రూట్ మొబైల్ పార్టీలను డివిజన్, జిల్లా స్థాయిల్లో వేర్వేరుగా టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంలో పోలీసులు ముఖ్య పాత్ర పోషించారు.

రిలాక్స్..

- ఇళ్లకే పరిమితమైన అభ్యర్థులు
- కుటుంబ సభ్యులతో కాలక్షేపం
- సన్నిహితులతో మాటామంతి
- పోలింగ్ సరళిపైనా విశ్లేషణ

మంచిర్యాల, మే 14 (ఆంధ్రజ్యోతి): నిన్నటి వరకు క్షణం తీరిక లేకుండా గడిపిన ఎంపీ అభ్యర్థులు మంగళవారం రిలాక్స్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల సందడి ముగియడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గడ్డం వంశీకృష్ణ, శ్రీనివాస్ గొమాసే, కొప్పుల ఈశ్వర్ ఇళ్లకే పరిమిత మయ్యారు.

● సన్నిహితులతో మాటామంతి

ఎలక్షన్ ప్రక్రియ ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు సన్నిహితులతో కాలక్షేపం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గోదావరిఖనిలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకున్నారు. ముఖ్య కార్యకర్తలు కొందరితో ఎన్నికల్లో ఓటింగ్ జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీలో గల తన ఇంటికే పరిమితమయ్యారు. తండ్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌తో సమాలోచనలు చేశారు. తల్లిదండ్రులతో కలిసి తన తాత దివంగత ఎంపీ, కాకా వెంకటస్వామి చిత్రం పటం వద్ద చిరునవ్వులు చిందిస్తూ గెలుపు ధీమాతో గడిపారు. బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే సైతం ఇంటికే పరిమితమయ్యారు. జిల్లా కేంద్రంలోని గౌతమి నగర్‌లో కుటుంబ సభ్యులతో గడిపారు.



తల్లిదండ్రులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

● పోలింగ్ సరళిపైనా విశ్లేషణ..

ముగ్గురు అభ్యర్థులు పోలింగ్ సరళిపై ముఖ్య కార్యకర్తలు, సన్నిహి తులతో విశ్లేషించారు. ఇళ్ల వద్దనే ముఖ్య నాయకులతో సమాలోచనలు చేశారు. ఏయే ఏరియాలో తమకు ఎన్ని ఓట్లు వస్తాయో నియోజక వర్గాల వారీగా లెక్కలు తీస్తూ ఓ అంచనాకు వచ్చే ప్రయత్నం చేశారు.



ముఖ్య కార్యకర్తలతో విశ్లేషిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



కుటుంబ సభ్యులతో బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే

జిల్లాలో 41.7 డిగ్రీల ఉష్ణోగ్రత

మంచిర్యాల కలెక్టరేట్, మే 14: మంచిర్యాల జిల్లాలో మంగళవారం 41.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హాజీపూర్‌లో 41.7, కాసిపేటలో 41.6, జన్నారంలో 41.5, చెన్నూరులో 41.4, వేమనపల్లిలో 41.3, నస్పూర్‌లో 41.2, దండేపల్లిలో 41.1, కోటపల్లిలో 41.0, మంచిర్యాలలో 40.8, లక్షెట్టిపేట, భీమారంలో 40.5, జైపూర్, భీమినిలో 40.0, బెల్లంపల్లి, కన్నెపల్లిలో 39.8, నెన్నెలలో 39.7, తాం డూర్‌లో 39.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

- ఎన్నికల్లో పీవోగా విధులు
- రాత్రి అస్వస్థత, చికిత్స పొందుతూ మృతి



సదానందం (ఫైల్)

ఏసీసీ/రామకృష్ణాపూర్, మే 14: మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు చెందిన గడిగొప్పుల సదానందం (46) సోమవారం ఎన్నికల విధులు నిర్వహించగా మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజి కల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సదానందం బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మల్కపల్లిలో ప్రిసైడింగ్ అధికారిగా విధులు నిర్వహిం చారు. మంచిర్యాలకు తిరిగి వస్తుండగా రాత్రి గుండెనొప్పి ప్రారంభమైంది. ఇంటికి చేరుకుని ఉదయం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబీకులు చేర్పించారు. ఆసు పత్రిలో పరీక్షలు నిర్వహి స్తుండగా మృతి చెందాడు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సమయంలో సాయంత్రం నీరసంగా ఉందంటూ అక్కడ ఉన్న అధికారులతో చెప్పాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సంధ్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రెండు నెలల క్రితమే కూతురు వివాహం జరిపించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సిరంగి గోపాల్, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

మోడల్ కళాశాలలో దరఖాస్తు ఆహ్వానం

దండేపల్లి,మే 14: దండేపల్లి మండలం లింగాపూర్‌లో తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు ఈనెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అనీలా మం గళవారం ఒక ప్రకటనలో కోరారు. పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో 40 చొప్పు న సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. పదో తరగతి మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తా రన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పోలైన ఓట్లు, శాతం...

గత ఎన్నికల కంటే పెరిగిన 2.19 శాతం పోలింగ్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 67.87 శాతం పోలింగ్ నమోదైంది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 65.68 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 2.19 శాతం పోలింగ్‌తో పాటు ఓట్ల సంఖ్య కూడా పెరిగింది. ఇది ఎవరికి లాభం చేకూర్చనున్నదనే విషయమై చర్చ మొదలయ్యింది.

● నియోజకవర్గాల వారీగా ఓటర్లు, పోలైన ఓట్లు..

	మొత్తం ఓటర్లు					పోలైన ఓట్లు				
నియోజకవర్గం	కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	శాతం
రామగుండం	260	109826	109870	27	219223	69613	65704	13	135330	61.59
మంథని	290	117352	122329	18	239699	83720	84023	07	167750	69.98
పెద్దపల్లి	290	126719	130466	07	257192	92768	90711	03	183482	71.34
చెన్నూర్	227	96019	97752	07	193778	67172	65613	02	132787	68.53
బెల్లంపల్లి	227	87283	89219	12	176514	63449	61801	05	125255	70.96
మంచిర్యాల	287	138064	140648	26	278738	85152	84437	02	169591	60.84
ధర్మపురి	269	112442	118338	06	230786	78900	90357	01	169258	73.34
మొత్తం	1850	787705	808622	103	1596430	540774	542646	33	1083453	67.87

జిల్లాలో ప్రశాంతంగా లోక్‌సభ ఎన్నికలు



స్ట్రాంగ్‌రూం వద్ద కలెక్టర్ బదావత్ సంతోష్, డీసీపీ

మంచిర్యాల కలెక్టరేట్, మే 14: లోక్‌సభ ఎన్నికలు జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో సోమవారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం హాజీపూర్ మండలంలోని ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో గల స్ట్రాంగ్‌రూమ్‌లలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సమీర్ నైరంతర్య సమక్షంలో అదనపు కలెక్టర్ రాహుల్, డీసీపీ అశోక్‌కుమార్, ఆర్డీవో రాములు, చెన్నూరు సహాయ రిటర్నింగ్ అధికారి చంద్రకళతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరి చారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ముగిసిం దని, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని, 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియామావళి అమలులో ఉంటుంద న్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో అధికార యం త్రాంగం అహర్నిశలు కృషి చేసిందని, రాజకీయ పార్టీలు సహకరించారన్నారు. ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

● స్ట్రాంగ్‌రూంలను పరిశీలించిన సీపీ శ్రీనివాస్



ముల్కల్లలో స్ట్రాంగ్‌రూంను పరిశీలిస్తున్న రామగుండం సీపీ శ్రీనివాస్, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సీపీ

హాజీపూర్, మే 14 : స్ట్రాంగ్‌రూంల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహించాలని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ముల్కల్ల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంను ఆయన పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూంల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రత వ్యవస్థను అమలు చేస్తున్నామన్నారు. స్థానిక పోలీసులు ఆర్మ్‌డ్ రిజర్వు, కేంద్ర బలగాలు స్ట్రాంగ్‌రూంల వద్ద పహారా కాస్తున్నాయన్నారు. 24 గంటలు సాయుధ రక్షణ బలగాలు ఉంటాయని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఏసీపీ పర్యవేక్షణలో సీఐ, ఇద్దరు ఎస్ఐలతోపాటు ఇతర సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారన్నారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్‌ఫోర్స్ అధికారి మల్లారెడ్డి, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, ఇన్‌స్పెక్టర్ వెంకటనర్సయ్య, ఎస్ఐలు ఉన్నారు.

నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు

మందమర్రిటౌన్, మే 14 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నాటి నుంచి తన తనయుడు పార్లమెంట్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం కోసం నిరంతరం శ్రమించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలవాలనే ఏకైక లక్ష్యంగా పని చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈసారి ఎన్నికలు కీలకం కాగా ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేశారని గెలుపు ఖాయమని పేర్కొన్నారు.

భోజనం, అంబలి పంపిణీ



పంపిణీ చేస్తున్న వాకర్స్ సభ్యులు

బెల్లంపల్లి, మే 14 : పట్టణంలోని కాంటా చౌరస్తాలో తిలక్‌గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు భోజనం, అంబలిని పంపిణీ చేశారు. 400 మందికి పైగా అంబలి, భోజనం పంపిణీ చేశామని వాకర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటరాజం, గంటా శ్రీనివాస్‌లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. శ్రీనివాస్, మల్లేష్, కనకయ్యగౌడ్, శంకర్‌గౌడ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలి



వినతి పత్రం ఇస్తున్న సాధన సమితి సభ్యులు

ఏసీసీ, మే 14: మంచిర్యాల-అంతర్గాంలను కలుపుతూ గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని వంతెన సాధన సమితి నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో బ్రిడ్జి నిర్మించనున్న ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ చీఫ్‌కు వినతిపత్రం అందించారు. సాధన సమితి నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి దశాబ్దాల పోరాటాల ఫలితంగా ప్రభుత్వం గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసి ఏడాది దాటినప్పటికీ నిర్మాణ పనులను ప్రారంభించకపోవడం దారుణమ న్నారు. జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు గోదా వరి వద్దనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపడితే పట్టణం అభివృద్ధి చెందడంతో వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నాయకులు కనుకుంట్ల మల్లయ్య, తుల మధుసూదన్ రావు సిరికొండ బోస్, సత్యనారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రతతో స్ట్రాంగ్‌రూమ్‌లకు ఈవీఎంలు

ఆదిలాబాద్ అర్బన్, మే 14: కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లను ఓట్ల లెక్కింపు కేంద్రమైన జిల్లాలోని మూడు కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించడం జరిగిందని సాధారణ పరిశీలకుడు రాజేంద్రవిజయ్, రిటర్నింగ్ అధికారి రాజార్షిషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సెగ్మెంట్ల నుంచి తరలించిన ఈవీఎంలను జాగ్రత్త గా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూమ్‌లలో నియోజకవర్గాల వారీగా అమర్చడం జరిగిందన్నారు. మంగళవారం అభ్య ర్థుల ఏజెంట్లు, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజార్షిషా, ఎస్పీ గౌస్‌ఆలంల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేశారు. కాగా మంగళవారం ఉదయం 4గంటల ప్రాంతంలో పోలింగ్ అనం తరం రిసెప్షన్ సెంటర్‌కు చేరుకున్న ఈవీఎంలను కట్టు దిట్టమైన భద్రత మధ్య స్థానిక టీటీడీసీలో ఏర్పాటు చేసిన ఆదిలాబాద్, బోథ్ ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోని స్ట్రాం గ్‌రూమ్‌లకు తరలించిన అనంతరం శాంతినగర్‌లో ఏర్పా టు చేసిన ఈవీఎం గోదాంను పరిశీలించారు. అనంతరం ఆదిలాబాద్‌లోని సంజయ్ పాల్‌టెక్నికల్ కళాశాలలో ఏర్పా టు చేసిన నిర్మల్, ముథోల్, ఖానాపూర్, స్ట్రాంగ్ రూమ్ లలో, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన సిర్పూర్, ఆసిఫాబాద్ స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీ ఎంలను భద్రపరిచి, ఈవీఎంల భద్రత ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, టీటీడీసీలో మూడు జిల్లాలకు సం బంధించిన అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమ క్షంలో స్క్రూట్నీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా, అదనపు కలెక్టర్ లు ఆదిలాబాద్ శ్యామలాదేవి, ఆసిఫాబాద్ దీపక్‌తివారి, డీఆర్‌వో లోకేష్, మూడు జిల్లాల ఆర్డీవోలు వినోద్, రత్న కళ్యాణి, కోమల్‌రెడ్డి, జివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న పల్లెప్రకృతి వనాలు

- మొక్కలకు నీరు పోయడంలో అధికారుల నిర్లక్ష్యం



పల్లె ప్రకృతి వనంలో ఎండిన మొక్కలు

సిర్పూర్(టి), మే 14: మండలంలోని పల్లెప్రకృతి వనాలు ఎండిపోతున్నాయి. ఆహ్లా దకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాలపేరుతో విరివిగా మొక్కలను నాటారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఖాళీ స్థలాలను పార్కుల కోసం కేటాయించి ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఒక్కో దానికి రూ.లక్ష నుంచి అయిదు లక్షల వరకు నిధులు కేటా యించి మొక్కలు నాటారు. ప్రకృతి వనాల్లో రావి, మామిడి, మర్రి, నేరేడు, జమ్మి, కాను గ, వేప తదితర మొక్కలను నాటారు. కానీ ఎండల తీవ్రత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం ప్రకృతివనాలు ఎండిపోయి మైదానాలుగా మారుతున్నాయి. కాగా మొక్కలను సంరక్షించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. ప్రకృతివనాల్లో మోటారు, విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ మొక్కలకు నీరు పట్టేందుకు శ్రద్ధ కనబర్చడం లేదు. నీరు లేక మొక్కలు ఎండిపోయినా అధికా రులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలున్నాయి. ఈ విషయంపై ఎంపీవో కృష్ణమూరిని వివరణ కోరగా మండలంలోని 16గ్రామ పంచాయతీల్లో వాటర్‌ట్యాంకర్ల ద్వారా వారానికోసారి మొ క్కలకు నీరు పోస్తున్నామని చెప్పారు. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామని తెలిపారు.



సిర్పూర్(టి)లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం



ఎండిన మొక్కలు

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత



భద్రత సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ గౌస్‌ఆలం

ఆదిలాబాద్ అర్బన్, మే 14: జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం తెలిపారు. మంగళవారం స్థానిక టీటీడీసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత చర్యలను జిల్లా ఎస్పీ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గంలో అసెంబ్లి నియోజక వర్గాల వారీగా మూడు ప్రాంతాలలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈవీఎంలు, వీవీపాట్లు, పోలింగ్ సామాగ్రి భద్రపరిచే రూముల వద్ద మూడంచెల భద్రత కొనసాగుతుందని అందులో మొదటి వలయంలో కేంద్ర బలగాలైన సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్‌తో పహారా, రెండవ భాగంలో జిల్లా రిజర్వ్ పోలీసులతో పహారా, మూడవ భాగంలో పట్టణ పోలీసులతో గస్తీ నిర్వహిస్తూ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ జరిగే వరకు ఈ భద్రత కొనసాగుతుందని, భద్రతలో భాగంగా వర్షాలు, ఈదురు గాలులు అపత్కాల ఘటనలకు తట్టుకునే విధంగా గట్టి రక్షణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ స్ట్రాంగ్ రూమ్‌లకు ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులను భద్రత ఇన్‌చార్జీలుగా నియమించినట్లు తెలిపారు. రక్షణ చర్యల్లో భాగంగా సీసీటీవీ కెమెరాలను అమర్చినిరంతరం పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూములను సందర్శించే ప్రతి ఒక్కరి సంతకం భద్రత అధికారులు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని, సందర్శించిన సమయం, వెళ్లిన సమయం, నమోదు చేయాలని సూచించారు.ఏ సమయంలోనైనా అకస్మిక తనిఖీలు జిల్లా కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రాత్రి సమయాలలో మూడు చోట్ల భవనాల చుట్టు పెట్రోలింగ్, గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

● పటిష్ఠ భద్రత మధ్య ఈవీఎంల తరలింపు

ఉట్నూర్: ఆదిలాబాద్ పార్లమెంట్ పోలింగ్ ప్రక్రియ సోమవారం పూర్తి కావ డంతో ఖానాపూర్ నియోజక వర్గం ఎన్నికల అధికారులు పటిష్ఠ పోలీసు భద్రత మధ్య మంగళవారం ఈవీఎంలను ప్రత్యేక కంటైనర్‌లో జిల్లా కేంద్రానికి తరలిం చారు. ఖానాపూర్ నియోజక వర్గంలోని 309 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ నిర్వ హించిన అధికారులు ఎన్నికల సిబ్బంది సోమవారం రాత్రికి ఉట్నూర్‌లోని కొము రంభీం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈవీఎంలను రికవరీ చేసుకున్నారు. అక్కడే భద్రపరిచిన అధికారులు మరుసటి ఉదయం ఏడు గంటలకే ప్రత్యేక కంటైనర్‌లో 309 ఈవీఎంలు, వీవీ ప్యాడ్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు భద్రంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి పంపించారు. జూన్ 4న జిల్లాకేంద్రంలోని సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్‌లో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లె క్కింపు జరుగనున్నందున సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్‌లోనే ఖానాపూర్ నియోజక వర్గంలోని ఈవీఎంలను, పోలింగ్ సామాగ్రిని భద్రపరిచారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్‌తో పాటు ఖానాపూర్ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధి కారి జీవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి పోలింగ్ సామగ్రి తరలిస్తుండగా ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి, ఇంద్రవెల్లి ఎస్సై దుబ్బాక సునీల్ లతో పాటు ప్రత్యేక పోలీసుల భద్రత మధ్య తరలించారు.



ఉట్నూర్ నుంచి జిల్లాకేంద్రానికి ఈవీఎంలను తరలిస్తున్న అధికారులు



సమావేశంలో పాల్గొన్న ఏజెంట్లు



స్ట్రాంగ్ రూమ్ వద్ద సిబ్బంది





ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రవిజయ్, రిటర్నింగ్ అధికారి రాజార్షిషా, ఎస్పీ గౌస్‌ఆలంల సమక్షంలో సీల్ వేస్తున్న సిబ్బంది

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



మాజీ మంత్రి, కార్యకర్తలతో కలిసి ముచ్చటిస్తున్న ఆత్రం సక్కు

ఎన్నికల సమరంలో.. తీరకలేకుండా గడిపిన అభ్యర్థులు తాజాగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రచార పర్వంలో సుమారు రెండు నెలల పాటు కుటుంబ సభ్యులకు దూరంగా అలుపెరగకుండా పర్యటించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికలు ముగిసి పోవడంతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతున్నారు. కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, సన్నిహితులు, శ్రేయోభిలాషులతో ఉత్సాహంగా మాట్లాడుతూ కనిపించారు. ఫలితాల వెల్లడికి మరో 20 రోజుల సమయం ఉండడంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉండనున్నారు.

(- ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్)

కేంద్ర బలగాలకు సన్మానం



కేంద్ర బలగాలను సన్మానిస్తున్న ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి, మే 14: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన కేంద్ర బలగాలను మంగళవారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సన్మానించారు. ఏసీపీ మాట్లాడుతూ విధులకు వచ్చిన బీఎస్ఎఫ్ సిబ్బంది వారికి అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారన్నారు. రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, తాళ్లగురిజాల ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బెల్లంపల్లి, మే 14: కన్నాల శివారులోని మంద లచ్చయ్య భూమిలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు తాళ్లగురిజాల పోలీసులు తెలిపారు. ఒంటిపై ఎలాంటి దుస్తులు లేకుండా మృతదేహం ఉంది. కన్నాల గ్రామపంచాయతీ కార్యదర్శి బోర్లకుంట శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించడానికి ఎలాంటి ఆనవాళ్లు లేవని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహం ఆచూకీ తెలిస్తే తాళ్లగురిజాల ఎస్ఐ 8712656563, రూరల్ సీఐ 8721265656 1లకు సమాచారం అందించాలన్నారు.

చెన్నూరు నియోజకవర్గంలో 68.52 శాతం పోలింగ్

చెన్నూరు, మే 14 : చెన్నూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 68.52 పోలింగ్ శాతం నమోదైనట్లు చెన్నూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గింది. అసెంబ్లీ ఎన్నికల్లో 81 శాతం పోలింగ్ కాగా, పార్లమెంట్ ఎన్నికల్లో 68.52 శాతం మాత్రమే నమోదైంది. చెన్నూరు పట్టణంలో 61.87 శాతం పోలింగ్ నమోదైంది. చెన్నూరు మండలంలో 74.37 శాతం పోలింగ్ నమోదైంది.

బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఫలితాలు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

మందమర్రిటౌన్, మే 14 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మంచి ఫలితాలు రానున్నాయని, మెజార్టీ సీట్లు గెలవబోతున్నామని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తెలిపారు. మంగళవారం మందమర్రికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్‌ను కలువగా వారితో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో హ్యాట్రిక్ కొట్టబోతున్నామని తెలిపారు. 2014లో తనను ఎంపీగా గెలిపించారని, 2019లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలిచాడని, ఈ సారి కొప్పుల ఈశ్వర్ గెలుస్తారన్నారు. అదే విధంగా ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ రాజా రమేష్, సుదర్శన్‌గౌడ్, జె. రవీందర్,బండారి సూరిబాబు, బోరిగం వెంకటేష్, బత్తుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే వివేక్, వంశీకృష్ణ

మందమర్రిటౌన్, మే 14: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఆయన తనయుడు పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణలు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్‌లోని ఓటింగ్ శాతాన్ని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేలతోపాటు నాయకులు, కార్యకర్తలు బాగా పనిచేసినట్లు సీఎంకు వివరించినట్లు పేర్కొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే



డిప్యూటీ సీఎం, మంత్రితో కలిసి పూజలో పాల్గొన్న ప్రేంసాగర్‌రావు, ఉప ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న నాయకులు

ఏసీసీ, మే 14: మంథని నియోజకవర్గం ధన్వాడలో ఆలయాల వార్షికోత్సవం సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో కలిసి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు ప్రేంసాగర్ రావును ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.

దండేపల్లి: ఆలయ వార్షికోత్సవానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబును మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో వారిని కలిసి సన్మానించారు. ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, నాయకులు బోయిడి వెంగళ్‌రావు తదితరులు ఉన్నారు.

యువతకు బాసటగా గ్రంథాలయాలు

- ఉద్యోగ లక్ష్యసాధనలో తోడ్పాటు
- మౌలిక సదుపాయాలతోపాటు పుస్తకాలు
- పర్యవేక్షిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్



గ్రంథాలయాల్లో నిరుద్యోగులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, మే 14: విజ్ఞాన నిలయాలుగా గ్రంథాలయాలు జిల్లాలో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వం విడుదల చేసే వివిధ ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌లకు నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకుంటూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నాయి. అదనపు కలెక్టర్ రాహుల్ ప్రత్యేకంగా గ్రంథాలయాలను తరుచూ పర్యవేక్షిస్తూ సౌకర్యాల గురించి ఆరా తీస్తూ వసతులు, పుస్తకాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. లైబ్రరీల పని వేళల మార్పు, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రత్యేక ఆకర్షణగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఉండడంతో అధిక సంఖ్యలో నిరుద్యోగులు, యువకులు గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

● గ్రంథాలయాల్లో అన్ని రకాల వసతులు

మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి గ్రంథాలయాల్లో అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనివేళల్లో మార్పులు, స్టడీ మెటీరియల్, పుస్తకాలు, వైఫై, చల్లని మినరల్ వాటర్, ప్రత్యేక గదులు, ఏసీలు, ఫర్నీచర్ ఏర్పాటు చేశారు. మొత్తం 400 మందికి పైగా నిరుద్యోగ అభ్యర్థులకు గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇందులో ఇప్పటి వరకు 32 మంది గ్రంథాలయాల్లో చదివి గురుకులాలు, టీఎస్‌పీఎస్సీ, పోలీసు, ఏఈఈ తదితర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్, పుస్తకాలు, దినపత్రికలు ఉండడంతో గ్రంథాలయానికి వచ్చే వారు వీటిని చదువుతూ సిద్ధమవుతున్నారు.

యువత కష్టపడి చదివి విజయం సాధించాలి

- రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్, గ్రంథాలయాల ఇన్‌చార్జి



నిరుద్యోగ యువత గ్రంథాయాలను ఉపయోగించుకుంటూ పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు సాధించారు. డీఎస్సీ, గ్రూప్స్ తదితర పరీక్షలు త్వరలో ఉన్నాయి. పోటీ పరీక్షలకు ఏకేఎస్ఐఏఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టాం. గ్రంథాలయాలకు వచ్చే నిరుద్యోగులకు స్టడీ మెటిరియల్ అందజేశాం. గ్రంథాలయాల్లో అనేక వసతులు కల్పిస్తున్నాం. ప్రణాళిక ప్రకారం యువత చదువుకుని ఉద్యోగాలు సాధించాలి.

నిరుపయోగంగా నీటి తొట్టీలు

నీటి కోసం అల్లాడుతున్న మూగ జీవాలు



భీమారం మండలంలో నిరుపయోగంగా ఉన్ననీటి తొట్టిలు

భీమారం, మే 14: ఎండలతో మూగజీవాలు దాహార్తి తీర్చుకునేందుకు గోస పడుతున్నాయి. మండలంలో పశు సంపద ఎక్కువగానే ఉంటుంది. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో గ్రామపంచాయతీల్లో వేల రూపాయలు ఖర్చు చేసి నీటి తొట్టిలను నిర్మించారు. పంచాయతీల ఆధ్వర్యంలో తొట్టిల్లో నీటిని నింపి నిర్వహించాల్సి ఉన్నప్పటికీ మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల్లో అవి కార్యరూప దాల్చడం లేదు. కొన్ని నీటి తొట్టిలు శిథిలావస్థకు చేరగా మరికొన్ని పూర్తిగా ధ్వంసమయ్యాయి. వీటిని పట్టించుకునే వారే లేరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంటలు, చెరువుల్లో నీరు అడుగంటి పోవడంతో తొట్టిల్లో నీరు లేక పోవడంతో పశువులు నీటి కోసం అల్లాడుతున్నాయి. మండల కేంద్రంలో పద్మశాలివాడలో నీటి తొట్టిలు ఏర్పాటు చేసినప్పటికి అవి పూర్తిగా కనుమరుగయ్యాయి. కొత్తపల్లి, మద్దికల్ గ్రామాల్లో నీటి తొట్టెలు ఉన్న ప్పటికీ అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఇలా వివిధ గ్రామాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేసినా అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన శిథిలావస్థకు చేరుకున్నాయి. అధికారులుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్వాసన వెదజల్లుతోన్న మరుగుదొడ్లు

- పట్టించుకోని అధికారులు

కాసిపేట, మే 14: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మరుగుదొడ్లు దుర్గంధం వెదజల్లుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఆసుపత్రికి వచ్చే మహిళ రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రెండేండ్ల క్రితం కొత్తగా నిర్మించిన ఆసుపత్రి భవనం నిర్వహణ లేక మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయని ఆసుపత్రికి వచ్చే వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమ, శుక్రవారాల్లో ఆసుపత్రికి వచ్చే గర్భిణీల పరీక్షలు (ఎఎన్‌సీ)కు సుమారు 50 మంది వస్తుంటారు. దీంతో మరుగుదొడ్లు సక్రమంగా లేక కంపు కొడుతుండడంతో సమీప వాగులోకి వెళ్లాల్సి వస్తుందని గర్భిణీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రతీ మంగళవారం ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య లక్ష్మీ కార్యక్రమానికి వచ్చే వారు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలతో పాటు ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మెడికల్ ఆఫీసర్ రవికిరణ్‌ను వివరణ కోరగా నిధుల లేమితో మరుగుదొడ్ల నిర్వహణ ఇబ్బందిగా మారిందని, త్వరగా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

పోలింగ్ ముగిసింది .. ఫలితం మిగిలింది

- ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో గెలుపు పై లెక్కలు వేసుకుంటున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు
- చివరి సమయంలో బీజేపీ వైపు మళ్లీన ఓటర్లు
- ఓ వర్గం ఓట్ల పైనే కాంగ్రెస్ భారీ ఆశలు
- ఓట్ల చీలికతో డీలా పడిపోయిన బీఆర్ఎస్



ఆదిలాబాద్‌కు తరలిస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్స్



ఆసిఫాబాద్‌లో కంటైనర్‌కు సీల్ వేస్తున్న అధికారులు

నియోజక వర్గం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
సిర్పూర్	229101	163944	71.56
ఆసిఫాబాద్	227208	171511	75.49
ఖానాపూర్	224523	162101	72.20
ఆదిలాబాద్	245137	181136	73.89
బోథ్	211313	165157	78.16
నిర్మల్	258314	185168	71.68
ముథోల్	254579	198546	75.63
మొత్తం	1650175	1221563	74.03

ఆదిలాబాద్, మే14(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన ఫలితం మాత్రం మిగిలి ఉంది. ఇన్నాళ్లు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు ఉరుకులు పరుగులు పెట్టిన ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపు అంచనాలు వేసుకుంటున్నారు. ఏ సామాజిక వర్గం ఓటర్లు ఎటువైపు మద్దతుగా నిలిచారని ఆరా తీస్తున్నారు. నియోజక వర్గాల్లో ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతు పోలింగ్ సరళి పై చర్చించుకుంటున్నారు. అయితే ఓటర్ల మద్దతు పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిన ఫలితం మాత్రం జూన్ 4న తేలి పోనుంది. మరో 20 రోజుల పాటు ఫలితాల కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. అయితే పార్టీ నేతలు, అనుచరులు వివిధ రకాల అభిప్రాయాలు వ్యక్తం చేయడంతో అభ్యర్థులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. ఫలితం కాస్త అటు ఇటు అయితే పరిస్థితి ఏమిటన్న ఆందోళన వ్యక్తమవుతుంది. 2019 లోక్‌సభ ఎన్నికల కంటే ఈ సారి పోలింగ్ శాతం ఎక్కువగా నమోదు కావడం ఎవరికి అనుకూలమనే చర్చ సాగుతుంది. పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లి నియోజక వర్గాల్లోని ఈవీఎంలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలోని స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించి భద్రపరిచారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత చర్యలు చేపట్టారు. లోక్‌సభ పరిధిలో మొత్తం 16లక్షల 50వేల 175 ఓటర్లు ఉండగా ఈ సారి 12లక్షల 21వేల 563 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దీంతో 74.03 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల కీలక ఘట్టమైన పోలింగ్ ప్రశాంతంగా ముగిసి పోవడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. అక్కడక్కడ చిన్నపాటి ఘర్షణలు తప్ప పోలింగ్ సజావుగానే సాగింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో 75.44 శాతం పోలింగ్ నమోదు కాగా 2019 ఎన్నికల్లో 71.0 శాతం, 2024 ఎన్నికల్లో 74.03 పోలింగ్ శాతం నమోదైంది. ఈ సారి పెరిగిన పోలింగ్ శాతం పై ప్రధాన పార్టీల అభ్యర్థులు కొంత ఆందోళనకు గురవుతున్నారు.

- ఓటర్ల మద్దతు కోసం..

ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపు పై ఎవరికి వారే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభ పరిధిలోని నియోజక వర్గాల వారీగా పోలైనా ఓట్ల వివరాలను సేకరిస్తూ లెక్కలు వేసుకుంటున్నారు. ఫలానా నియోజక వర్గంలో తమకు భారీ మెజార్టీ వస్తుందని అంచనా వేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆసిఫాబాద్, బోథ్ నియోజక వర్గాల పై బీఆర్ఎస్ భారీ ఆశలు పెట్టుకుంటుండగా ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్ నియోజక వర్గాల పై కమలం పార్టీ ధీమాతో కనిపస్తుంది. ఖానాపూర్ నియోజక వర్గంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయని కాంగ్రెస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. గడిచిన అసెంబ్లి ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ వస్తే గెలుపు ఖాయమని బీజేపీ గట్టిగా నమ్ముతుంది. కార్మికులు, బడుగు బలహీన వర్గాలు, రైతులు, మైనార్టీ ఓట్లతో విజయం ఖాయమన్న భరోసా కాంగ్రెస్‌లో కనిపిస్తుంది. కాని చివరి సమయంలో అన్ని పార్టీల అంచనాలు తారుమారు కావడంతో ఫలితాలు వచ్చే వరకు వేచి చూద్దామంటూ ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

- పని చేసిన మోదీ ఈమేజ్..

గత దశాబ్దా కాలంగా మోదీ ఈమేజ్‌తో గట్టెక్కుతున్న బీజేపీకి ఈ సారి కూడా మోదీ ఈమేజ్ బలంగా పని చేసింది. పార్టీ అభ్యర్థి ఎవరన్నది చూడకుండా మోదీ ఈమేజ్‌తోనే యువత, మహిళలు భారీగా ఓట్లు వేసినట్లు తెలిసింది. ఔర్ ఏక్ బార్ మోదీ అనే నినాదంతో బీజేపీ ముందుకెళ్లడం కలిసి వచ్చింది. బీజేపీ పార్టీ అభ్యర్థి ఎన్నికల ముందే పార్టీలో చేరి టికెట్ దక్కించుకున్న అంతగా వ్యతిరేకత కనిపించ లేదు. ఇన్నాళ్లు బీఆర్ఎస్, కాంగ్రెస్ చేసిన విమర్శలు కూడా అంతగా పని చేయలేదు. కొన్ని నియోజక వర్గాలలో పార్టీలకతీతంగా మోదీ కోసం ఓటు వేస్తున్నట్లు ఓటర్లు బహిరంగంగానే పేర్కొన్నారు. దీంతో బీజేపీ చివరి సమయంలో ఊహించని విధంగా పుంజుకుందనే చెప్పవచ్చు. బీఆర్ఎస్ ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపడంతో మరింత బలపడే అవకాశం ఉందంటున్నారు. హిందుత్వ వాదంతో యువత, విద్యావంతులు బీజేపీ వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆదివాసీ ఉద్యమంతో ఓటమి పాలైన బీజేపీ అభ్యర్థి గోడంనగేష్‌కు అదే ఉద్యమం కలిసి వచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే ఆదివాసీ ఉద్యమ సమయంలో తటస్థంగా ఉన్న గోడం నగేష్‌కు మెజార్టీ లంబాడా ఓటర్లు మద్దతునిచ్చినట్లు చెబుతున్నారు.

- గంపగుత్త ఓట్ల పై కాంగ్రెస్ ధీమా..

పార్టీ క్యాడర్‌తో పాటు ఓ వర్గానికి చెందిన గంపగుత్త ఓట్లతో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్న ధీమాతో కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలు రెండు వర్గాల మధ్యనే అన్నట్లుగా కనిపించడంతో పోటాపోటీగా ఓటర్లు మద్దతుగా నిలిచారు. బీజేపీని ఓడించేందుకు ఓ సామాజిక వర్గం వన్‌సైడ్‌గా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ పరిధిలో ఈ వర్గం ఓటర్లు సుమారుగా 2లక్షల 30వేలు ఉండడంతో కాంగ్రెస్ గెలుపు పై ధీమాతో కనిపిస్తుంది. అలాగే ఇతర వర్గాల ఓటర్లు సాంప్రదాయ ఓట్లతో గట్టెక్కె అవకాశం లేకపోలేదంటున్నారు. లోక్‌సభ పరిధిలో ఒకే నియోజక వర్గంలో గెలిచిన కాంగ్రెస్ ఆదివాసీ ఓటర్లతో గెలుపు అంచనాలను వేసుకుంటుంది. లోక్‌సభ పరిధిలో సుమారుగా ఆదివాసీ ఓటర్లు లక్షా 50వేల వరకు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఇందులో మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ దక్కించుకుంటుందని చెబుతున్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అధికారం అండతో గెలుపు అవకాశాలు లేక పోలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీకి ప్రత్యామ్నయం కాంగ్రెస్ అనే వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ సక్సెస్ అయిందనే చెప్పవచ్చు. అయితే బీఆర్ఎస్ నుంచి భారీగా వలసలు పెరగడంతో కాంగ్రెస్ బలపడిందన్న భావన కూడా వ్యక్తమవుతుంది.

- చేతులెత్తేసిన బీఆర్ఎస్..

ఎన్నికల పోలింగ్ వరకు త్రిముఖ పోటీ కనిపించిన పోలింగ్ రోజు పరిస్థితులు ఒక్కసారిగా తారుమారైనట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ మెజార్టీ ఓట్లు బీజేపీ వైపు మొగ్గు చూపడంతో ఆ పార్టీ క్యాడర్ పూర్తిగా డీలా పడిపోయింది. కొన్నిచోట్ల పోలింగ్ ఏజెంట్లు కూడా కనిపించని పరిస్థితి ఎదురయ్యింది. ఇప్పటికే వలసలతో పలుచబడి పోయిన బీఆర్ఎస్ ఉన్న కాస్త ఓట్లను దక్కించుకోలేక పోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో నేతల మధ్య ఉన్న విభేదాలతో బీఆర్ఎస్ ఓటర్లు బీజేపీ, కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు కనిపించింది. క్రాస్ ఓటింగ్‌తో బీఆర్ఎస్‌కు భారీగా నష్టం జరిగిందన్న చర్చ జరుగుతుంది. ముఖ్యనేతలంతా కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో చేరిపోవడంతో కార్యకర్తలకు అండగా నిలిచే వారే కరువయ్యారు. దీంతో చాలా చోట్ల కార్యకర్తలు కూడా స్థానిక రాజకీయ పరిస్థితులను బట్టి ఓటు వేసిన పరిస్థితి కనిపించింది.

ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

చింతలమానేపల్లి, మే 14: మండలంలోని ఖర్జెల్లి గ్రామంలో ఉన్న ఓంకార ఆశ్రమం రాధాకృష్ణ మందిరంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమం, హోమం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన వేదపండితులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో హోమాలు, శ్రీమహాలక్ష్మి సమిత గీత యజ్ఞం, దస్నాపూర్ నారాయణనందగిరిస్వామి, స్వామి శివ రామ కృష్ణ, బృందావనం ఆధ్వర్యంలో ఓంకార ఆశ్రమంలో రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. 41 రోజుల తరువాత నిర్వహించ మండల పూజ నిర్వహించి భక్తులకు సత్సంగాలు బోధించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రుద్రాపూర్, బాలాజీఅనుకోడ, బాబాసాగర్, బారెగూడ, ముంజంపల్లి, చింతలమానేపల్లి, గంగాపూర్ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పెంచికలపేట: మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

10 మందిపై కేసు నమోదు



జైనూర్‌లో బందోబస్తులో పాల్గొన్న పోలీసులు

జైనూర్, మే 14: జైనూరులో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో మంగళవారం 10 మందిపై కేసులు నమోదు చేశామని సీఐ అంజయ్య తెలిపారు. కాగా రెండో రోజూ జైనూరులో మార్కెట్ పూర్తిగాబంద్ నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందో బస్తు నిర్వహించారు. ఆదేవిధంగా బంద్ 144 సెక్షన్ కారణంగా ప్రజలు బయటికి రాలేక పోయారు. కుమరంభీం, శివాజీ చౌక్, అంబేద్కర్, చౌక్, అన్నాబావు సాఠె చౌక్‌ల వద్ద పోలీసులు పహరా కాశారు. ఆసిఫాబాద్, ఆదిలాబాద్ వైపు నుంచి వచ్చిన వాహనాలను క్షుణంగా తనిఖీ చేశారు. రోడ్డుపై ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉండకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య ఆదేశంతో సీఐ అంజయ్య పర్యవేక్షణలో ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతేక వాహనాలతో సంజీవ్ నగర్ కాలనీ, కాలేజీగూడ, తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. కాగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో తీవ్రంగా గాయపడిన సిర్పూర్(యు) మండలంలోని పాములవాడాక చెందినమర్సోల లక్ష్మణ్ ఆరోగ్యం నిలకడగా ఉందని బాధితుడి బంధువులు మంగళవారం విలేకరులకు తెలిపారు. అతడికి ఆదిలాబాద్ రిమ్స్‌లో చేయించా మని, ఆరోగ్యం కుదుటపడిందని తెలిపారు.

ఓబీ లారీలను అడ్డుకున్న యువకులు

జైపూర్, మే 14: శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే ఓసీపీలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదని పేర్కొంటూ మంగళవారం పలువురు యువకులు ఓబీ లారీలను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఓసీపీ ప్రారంభ సమయంలో స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని అధికారులు మాయ మాటలు చెప్పి అనంతరం ఇతర ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి పనులను చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో నిరుద్యోగులుగా తాము మిగిలిపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఐకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక యువకులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, పని స్థలాలకు వచ్చి ఓబీ లారీలను అడ్డుకోవడం తగదని చెప్పారు. దీంతో యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా పీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఐకే ఓసీపీ ప్రభావిత గ్రామాల యువకులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఏదైనా సమస్యలుంటే కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని తెలిపారు. ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కానీ ఓసీపీ పని స్థలాలకు వచ్చి వాహనాలను అడ్డుకోవడం సరైంది కాదని తెలిపారు.

తగ్గిన పోలింగ్ శాతం


ఆసిఫాబాద్‌లో క్యూలో వేచి ఉన్న ఓటర్లు (ఫైల్)

హోరాహోరీగా సాగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పర్వం పోలింగ్ విషయానికి వచ్చే సరికి అందరిని నిరాశకు గురి చేసింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే ఈ సారి పోలింగ్ శాతం తగ్గింది. జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లక్షా, 20వేల మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

- గత పార్లమెంట్‌ఎన్నికలతో పోల్చితే తక్కువ ఓటింగ్
- అధికారుల వైఫల్యమే కారణమా?
- ఓటర్లను బూత్‌కు రప్పించడంతో విఫలం
- సదుపాయాల లేమి, సమన్వయ లోపం
- లక్షా, 20 వేల మంది ఓటింగ్‌కు దూరం

ఆసిఫాబాద్‌రూరల్, మే 14: పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతం తగ్గింది. నాయకుల చొరవ ఓటర్ల అనాసక్తత ఓటింగ్ శాతంపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. జిల్లాలో తగ్గిన ఓటింగ్ శాతం పార్లమెంట్ స్థానం గెలుపుపై ప్రభావం చూపే ఆవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

• రెండు నియోజకవర్గాల పరిధిలో..

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఆసిఫాబాద్‌లో 73.96 శాతం, సిర్పూర్‌లో 69.55 శాతం ఓటింగ్ నమోదైంది. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మొత్తం 4,56,309మంది ఓటర్లుకు గానూ 3,35,455 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 2,27,208 మందికి గానూ 1,71,511 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో ఆసిఫాబాద్‌లో 75.49 శాతం పోలింగ్ నమోదైంది. సిర్పూర్ నియోజకవర్గంలో 2,29,101 మందికి గానూ 1,63,944 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో సిర్పూర్‌లో 71.56 శాతం పోలింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతం తగ్గింది.

• పని చేయని అవగాహన కార్యక్రమాలు..

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా వెంకటేష్ దోత్రే జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టడం వెంటనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఎన్నికలను ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నారు. మొదటి నుంచి ఒక ప్రణాళిక ప్రకారం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఇదే సమయంలో ప్రజల్లో చైతన్య పరచడానికి 5కే రన్‌తో పాటు స్వీప్ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అయినప్పటికీ ఓటర్లలలో ఆసక్తి లేకపోయింది. దీంతో పాటు నాయకులు అసెంబ్లీ ఎన్ని కల్లో చూపిన చొరవ చూపకపోవడంతో ఓటింగ్ శాతం తగ్గింది. అవగాహన కార్యక్రమాలు ఓటర్లను పోలింగ్ బూత్ వరకు తీసుకురాలేక పోయాయని విశ్లేషకులు చెబుతున్నారు.


• గెలుపోటములపై ప్రభావం..

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో పది నియోజకవర్గాలు ఉండగా ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవ ర్గాలు ఎటువైపు మొగ్గితే ఆ అభ్యర్థి గెలుస్తాడని నానుడి ఉంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే రుజువైంది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గడంతో అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

• పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు తేడా..

ఓటర్లను పోలింగ్ కేంద్రాల వద్దకు చేర్చడంలో స్థానిక నాయకులు పెద్దగా ఆసక్తి చూపలేదని విమర్శలు ఉన్నాయి. పార్లమెంట్ నియోజ కవర్గం పెద్దది కావడంతో అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయలేక పోయారు. దీంతో ఓటర్లలో కూడా పెద్దగా ఆసక్తి కనిపించలేదు. ఇది ఓటింగ్‌పై ప్రభావం చూపడంతో పాటు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు తేడా కూడా కనిపించింది. కాగా అసెంబ్లీ ఎన్ని కల్లో జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 80.97 శాతం, సిర్పూర్ నియోజకవర్గంలో 81.64 శాతం పోలింగ్ నమోదైంది. కాగా ప్రస్తుతం ఆ శాతానికి రెండు నియోజకవర్గాల్లో కూడా పదికి పైగా శాతం తగ్గింది.

పలువురి ఓట్లు గల్లంతు


తెలంగాణ ... ఎన్నికలు
Sr.No: 565 Part No.: 99 AJP
పేరు : సంతోష కుమార్ ఠాకూర్ ...ANT
తండ్రి/భర్త :శ్రీ రాం సురేష్ ఠాకూర్ SRI R
Address: TRT 182/46 2kagaznagar,ward No2
Polling St. -Shishumandir High Schoo
Kagaznagar.
బూత్ : శిశుమందిర్ ఉన్నత పాఠశాల, సిర
తేది: 13-05-2024 సమయం: ఉ: 7 గంటల న

ఆన్‌లైన్‌లో ఉన్న ఓటు


కాగజ్‌నగర్, మే 14: పట్టణంలో పలువురి ఓట్లు గల్లంతు కావడంతో సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్థానికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆన్‌లైన్‌లో చెక్ చేస్తే ఓటరు ఎపిక్ నంబరు క్లియర్‌గా ఉంది. కాగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన పలువురి పేర్లు అక్కడ జాబితాలో లేక పోవడంతో సిబ్బంది ఓటు వేసేందుకు అంగీకరించలేదు. దీంతో తమ ఓటు ఎవరు తొలగించారని అధికారులను నిలదీశారు. సర్‌సిల్క్ కాలనీలో నివాసం ఉంటున్న సంతోష్‌సింగ్ ఠాకూర్ ఆన్‌లైన్‌లో ఎపిక్ నంబరు ద్వారా సరి చూసుకుంటే ఓటు హక్కు ఉంది. దీని తాలుకూ ప్రింట్ తీసుకొని పోలింగ్ కేంద్రానికి ఓటేసేందుకు వచ్చారు. తీరా చూస్తే మీ ఓటు లేదని ప్రిసైడింగ్ అధికారులు చెప్పారు. ఎన్నికల జాబితా ఆన్‌లైన్‌లో ఉండగా జాబితాలో ఎందుకు లేదని ప్రశ్నించారు. స్వయంగా అధికారులు రంగంలోకి దిగి వాకాబు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో చివరకు ఓటువేయకుండా ఇంటికి పంపించారు. అలాగే ఈఎస్‌ఐ ఉద్యోగి రమేశ్‌ని ఓటరు జాబితాలో లేకుండా పోయింది. ఉన్నతాధికారులు పలుమార్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు, కింది స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించి అర్హుల జాబితా పకడ్బందీగా తయారు చేయాలని సూచించినా ఆచరణలో వ్యతిరేకంగా జరుగుతోందని స్థానికులు మండిపడుతున్నారు.

ఆటో బోల్తా .. ముగ్గురికి గాయాలు

బెజ్జూరు, మే 14: ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన గోలేటి జానాబాయి, కృష్ణపల్లి గ్రామానికి చెందిన సోనాబాల, హరీష్‌బాల మహారాష్ట్ర నుంచి మంగళవారం బెజ్జూరుకు వస్తున్న క్రమంలో నాగెపల్లి గ్రామ సమీపంలో అదుపు తప్పి ఆటో బోల్తా పడడంతో ముగ్గురు గాయ పడ్డారు. దీంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు.

ఓటింగ్ సరళిపై ఆరా

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే - జూన్ 4న ఫలితాల వెల్లడి



ఆసిఫాబాద్, మే 14: లోక్ సభకు ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితం వెలవడడమే మిగి లింది. జిల్లాలోని రెండు నియోజక వర్గాల్లో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో అటు అధికారులు, ఇటు అభ్యర్థులు, నేతలు, పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్స్ మొరాయించడం తో కొత్తవి అమర్చి పోలింగ్ నిర్వహించడంతో కొన్ని మండలాల్లో పోలింగ్ ఆలస్యమైంది. ఓవరాల్‌గా చూసినట్లయితే పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. వారి తలరాతను మార్చే తీర్పు రావాలంటే జూన్ 4వ తేదీ వరకు ఆగాల్సిందే. కానీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన అనంతరం గెలుపు, ఓటములపై ప్రజలు చర్చలకు తెరలేపారు. ఎక్కడ నలుగురు కలిసినా ఎన్నికల విషయాలే చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో రచ్చబండల వద్ద కూర్చున్న జనం సైతం ఈ ఎన్నికల విషయాలే చర్చించుకుంటున్నారు. అంతే కాక గెలుపు ఓటములపై పలు సంస్థలు నిర్వహించిన సర్వే ఫలితాలు వేర్వేరుగా ఉండడంతో ప్రజలు ఒక అంచనాకు రాలేక పోతున్నారు. ఏదీ ఏమైనా ఫలితాలు ప్రకటించే వరకు పట్టణం, గ్రామం, ఊరు, వాడ అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా ఫలితాలపైనే జోరుగా చర్చ జరుగుతుంది.

● గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపుపై ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలిస్తే జిల్లాలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. దీంతో ఏ పార్టీకి జిల్లాలో మెజార్టీ ఎంత వస్తుందో అనే దానిపై ఖచ్చితంగా ఒక అంచనాకు వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి. కాగా అభ్యర్థుల గెలుపు ఓటములపై జోరుగా చర్చ సాగుతుంది. దీనికి తోడు జిల్లాలో గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈసారి పోలింగ్ శాతం తగ్గడంతో ఆయా పార్టీల నాయకులు మెజార్టీపై అంచనాకు రాలేకపోతున్నారు. ఏది ఏమైనప్పటికి జూన్ 4వ తేదీ మధ్యాహ్నం వరకు ఫలితాలు వెల్లడయ్యే వరకు అటు అభ్యర్థుల్లో ఇటు పార్టీ నాయకుల్లో ఉత్కంఠ కొనసాగనుంది.

● ఎక్కడ చూసినా ఫలితాలపై చర్చ..

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం జిల్లాలోని రెండు శాసన సభ స్థానాలైన ఆసిఫాబాద్, సిర్పూర్‌లలో పోలింగ్ ముగిసింది. అనంతరం ఈవీఎంలను అధికారులు ఆదిలాబాద్‌కు తరలించారు. అయితే ఫలితాలు జూన్ 4న వెలవడనున్నాయి. పోలింగ్‌కు ఫలితాల వెలుబడడానికి మధ్యలో ఇంకా ఇరువై రోజుల సమయం ఉంది. దీంతో ఫలితాలపై చర్చ మొదలైంది. పోలింగ్ జరిగే సరళిని, ఓటర్ల మనోభావాలను ఆధారంగా చేసుకుని ఫలితాలపై ఊహాగానాలు మొదలయ్యాయి. కాగా ఇదంతా పట్టణాలకే పరితం అనుకోవడానికి వీలులేకుండా పల్లెల్లో కూడా చర్చ కొనసాగుతుంది. ముఖ్యంగా గ్రామాల కూడల్లలో రచ్చబండ వద్ద కూర్చునే జనం ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందని చర్చించుకుంటున్నారు. .

కాగజ్‌నగర్: పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ప్రధాన పార్టీల నాయకుల కార్యకర్తలను మెజార్టీపై ఆరా తీస్తున్నా రు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పోటాపోటీలుగా నిర్వహించారు. పోలింగ్ సోమవారం ముగియడంతో ఆయా పార్టీ నాయకులు కింది స్థాయి కార్యకర్తలకు ఉదయం నుంచి ఫోన్లు చేసి మెజార్టీ వివరాలు సేకరిస్తున్నారు. సోమవారం ఎన్నికల బిజీ బిజీ ఉండటంతో ఓటింగ్ శాతం పెంచేందుకు అన్ని పార్టీల నాయకులు దృష్టి సారించారు. కుమరం భీం జిల్లాలో సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ ముగిసేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో మధ్యాహ్నం వేళ ఎండ తీవ్రతకు ప్రజలు ఓటు వేసేందుకు రాలేక పోయారని, దీంతో ఓటింగ్ శాతం తగ్గిందని ప్రధాన పార్టీల నాయకులు భావిస్తున్నారు. అన్ని వార్డుల నాయకులతో మంగళవారం ఉదయం నుంచి ఆయా పార్టీల నాయకులు సమావేశాలు నిర్వహించారు. ఎంత మంది ఓటేయలేక పోయారన్న విషయాలపై ఆరా తీశారు. అలాగే పార్టీకి పడిన ఓట్లు ఎంత..? ప్రత్యర్థి పార్టీకి ఎన్ని ఓట్లు పడేట్లు ఉన్నాయన్న విషయాలపై అడిగి తెలుసుకున్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూడా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పాల్గొని ఓటింగ్ సరళిపై చర్చించారు. మండలాల్లో జరిగిన పోల్ అయిన ఓటింగ్ జాబితాను తీసుకొని చర్చించారు. మెజార్టీ వచ్చే మండలాలు ఎన్ని ఉన్నాయి..? ఎంత తగ్గింది..? ఎందుకు తగ్గిందనే కోణంలో కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనప్ప నివాసంలో జిల్లా జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా ఓటింగ్ సరళిపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఏడు మండలాల్లో ఎంత ఓటింగ్ పెరిగింది..? పార్టీకి ఎంత వచ్చే అవకాశాలున్నాయనే కోణంలో వాకాబు చేశారు. ఇక బీఆర్ఎస్‌లో కూడా ఉమ్మడి ఆదిలాబాద్ ఎంఎల్‌సీ దండే విఠల్ ఉదయం నుంచి సిర్పూరు నియోజకవర్గంలో క్రియాశీలక కార్యకర్తలో మంతనాలు జరిపారు. బీఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం చేసిన అభివృద్ధితో ఎన్ని ఓట్లు పార్టీక టర్న్ అవుతాయన్న విషయంలో ఏడు మండలాల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కాగా పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న చేపట్టనుండడంతో ఎవరికి వారే తమ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని చెబుతున్నారు.

అరకొర వేతనాలు

- అవస్థల్లో పంచాయతీ కార్మికులు
- అమలుకు నోచుకోని హామీలు
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతి


డ్రెయినేజీ శుభ్రపరుస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు(ఫైల్)

వాంకిడి, మే 14: గ్రామ పరిపాలనలో పంచాయతీ కార్మికులు ఎంతో కీలకం. ఉదయం నుం చి సాయంత్రం వరకు వారు పల్లెల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో సేవలం దిస్తారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కాని పంచాయాతీ కార్మికుల్లో మార్పురావడలేదు. ఎక్కడైన దుర్గంధం వెదజల్లితే గుర్తుకు వచ్చేది మొదట కామాటిలే. ఎక్కడైన జంతువులు, పశువులు చనిపోతే వాటిని తొలగించడానికి కావల్సింది కామాటిలే. ఆలాంటి సమయంలో గుర్తుకు వస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వానికి గాని ప్రజాప్రతినిధులకు, అధికారులకు గుర్తుకు రాకపోవడం విచారకరమైన విషయం. పంచాయతీ కార్మికులు వారం రోజులు లేకపోతే గ్రామాల్లో మురికి కాలువలు నిండి చెత్తా చెదారంతో కాలనీలు దుర్గందంగా తయారై ప్రజలు బయటికి వెళ్ళలేని పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉంది. నెల నెల వేతనాలు రాక అప్పులు చేసి జీవనం కొనసాగిస్తున్న పంచాయతీ కార్మికులు చలిచాలని వేతనాలతో కాలం వెళ్లదిస్తున్నా వారి వేతనాలు మాత్రం మారడంలేదు. నెలకు రూ. 9.500 జీతంతో ఎల్లుగా పంచాయతీల్లో పని చేస్తున్నా.. ఉద్యోగ భద్రత లేదని కొత్త ప్రభుత్వ మైనా ఆదుకోవాలని కారోబార్లు, పంచాయతీ కార్మికులు కోరుతు న్నారు.

- 20 ఏళ్లుగా పని చేస్తున్నా..

జిల్లాలోని 15 మండలాల పరిధిలోని 335 గ్రామపంచాయతీలో 1,103 మంది దాదాపు 20 ఏళ్లకు పైగా కారోబార్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ బల్బులు అమర్చుటకు, మంచినీరు విడుదల చేయడానికి, ఇంటిపన్ను వసూలు చేయడానికి, గ్రామంలో ఊడ్చడం, మురికికాలువలు శుభ్రపర్చడం, ఎక్కడైన చెత్త దుర్గంధం ఉన్నా జంతువు చనిపోయి కంపు కొడుతున్నా తీసివేసే పనులను వీరు చేస్తున్నారు కాని ఇందుకు సరిపడ వేతనం మాత్రం అందుకోవడంలేదు. గ్రామాల్లో పన్నులు, బిల్లులు వసూళ్ల ఆధారంగా నెలకు రూ. 9500 వేతనంగా చెల్లిస్తున్నారు. ఈ వేతనాలు కూడా నెలనెల కాకుండా మూడు నెలలకు ఒకసారి అందిస్తుండడంతో కుటుంబ పోషన భారంగా మారుతుంది. ఎప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తుందన్న ఆశతోనే వీరంతా నిత్యం విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో ఒత్తిడితో పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం ఏళ్లుగా ఉద్యమిస్తునే ఉన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఏ అధికారి పర్యటనకు వచ్చినా, మరే చిన్న పనికైనా వీరు తప్పక ఉండాల్సిందే. లేక పోతే పనికి చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. పంచాయతీ అధికారులు ఇచ్చేవేతనాలు ఉపాదిహామి కూలీలకంటే తక్కువగా వస్తుండడంతో పెరుగుతున్న నిత్యవసరధరలకు అనుగునంగా ఈ వేతనాలతో కుటుంబ పోషనచేయడం ఎలాసాధ్యపడుతుందని కార్మికులు వాపోతున్నారు. ఆశావర్కర్లకు, ఇతర శాఖల సిబ్బందికి వేతనాలు పెంచుతున్న ప్రభుత్వం తమ గురించి పట్టించుకోకపోవడంపై కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలి..

కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలి. గత 20 ఏళ్లుగా విధుల్లో ఉన్నాం. వచ్చే వేతనం మాత్రం రూ. 9500 దాటదు. జీతాలు కుటుంబాల పోషనకు ఏమాత్రం సరిపోవడంలేదు. సమాన పనిని సమాన వేతనంతో నెలకు రూ. 21 వేలు చెల్లించాలి. నేటికాలంలో రోజువారి కూలీ చేస్తేనే సుమారు రూ. 500 నుంచి రూ. 1000 వరకు ఇస్తున్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి.

- శంకర్, కార్మిక సంఘం మండల కోశాధికారి

- సమ్మె చేపట్టినా..

ఆరు నెలల క్రితం పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టారు. ఉవ్వెత్తున సమ్మె కొనసాగడంతో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. అప్పటి ప్రభుత్వం దశలవారిగా కార్మిక సంఘాల నేతలు, కార్మికులతో చర్చలు జరిపి కొన్ని సమస్యలకు పరిష్కారం చూపింది. కార్మికుడు చనిపోయిన తర్వాత దహన సంస్కారాలకు రూ. 10వేల నగదును పంచాయతీ నుంచి ఇవ్వాలని, రూ. 5 లక్షల బీమా వర్తించేలా చర్యలు తీసుకుంది. మరికొన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామి ఇచ్చినా.. అవి కాగితాలకే పరిమితమయ్యాయి.

బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, మే 14: ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆసిఫాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే బలం అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సకుక గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ స్థాయిలో బలమైన కార్యకర్తలు ఉన్నారని మండే ఎండలు సైతం లెక్క చేయకుండా ప్రతి ఒక్కరు ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ ఛైర్మన్ అలీబీన్ అహమద్, నాయకులు రవీందర్, సలాం, భీమేష్, రవి, సుగుణాకర్, అశోక్, బలరాం పాల్గొన్నారు.

ఛత్రపతి శంబాజీ మహారాజ్‌కు ఘన నివాళి


నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, మే 14: జిల్లా కేంద్రంలోని శివాజీమహారాజ్ భవనంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఛత్రపతి శివాజీ పెద్ద కుమారుడు శంబాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బిక్కాజీ, మారుతి, దిలీప్, ప్రశాంత్, సంతోష్‌కుమార్, సాయి, మనోహర్, పోశన్న, బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

- టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మే 14: ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జి చేయించిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం పలువురు మాట్లాడుతూ ఈ సంఘటనను టీఎస్‌యూటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆర్డీవో, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రత తాళలేక నలుగురు సిబ్బంది మరణించిన సందర్భంలో కూడా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎనినకల విధులు నిర్వహిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా రావాల్సిన అలవెన్సులు అడిగితే పోలీసులతో లాఠీచార్జి చేయించడం సమంజసంకాదని తెలిపారు. కార్యక్రమంలో శాంతకుమారి, ఇందురావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్, మే 14: కార్పొరేట్ కళాశాలలో ఇంటర్, ఎంసెట్ కోచింగ్ ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి.సజీవన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రసిద్ధి చెందిన ప్రైవేటు కళాశాలలో ఈ అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి మెరిట్ ఆధారంగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి 7.0 జీపీఏ మార్కులు వచ్చి ఉండాలని, ఇందు కోసం ఈ-పాస్ వెబ్‌సైట్‌లో ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మంత్రి సీతక్కపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

కాగజ్‌నగర్, మే 14: జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క మండలంలోని బోరిగాంలో ఓటర్లను ప్రలోభపెడుతూ చేసిన అంశంపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం పార్లమెంటు ఎన్నికలు కొనసాగుతుండగా, కాగజ్‌నగర్ మండలం బోరిగాంలో ఓటర్లను ప్రలోభపెడుతూ ఓట్ల కోసం గ్రామానికి రోడ్డు వేయిస్తానని హామీ ఇవ్వడం సరికాదన్నారు. ఇది పూర్తిగా ఎన్నికల నిబంధనలు అతిక్రమంచడమవుతుందన్నారు. ఇందుకు అన్ని ఆధారాలున్నట్టు వివరించారు. ఈ ఆధారాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తానని వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా కూడా ఓటర్లు సరైన గుణ పాఠం చెబుతారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కోసం మొగ్గు చూపుతున్నట్టు తెలిపారు. బీజేపీ ఓట్లేసేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఓట్ల గల్లంతు వ్యవహారంపై కూడా ఎన్నికల అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ గ్రాఫ్ గణనీయంగా పెరిగిందన్నారు. కేంద్రంలో ఉన్న పీఎం మోదీ చేసిన సంక్షేమ పథకాలతోనే బీజేపీకి ఆదరణ లభించినట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో బీజేపీ సీటు పక్కాగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు కొంగ సత్యనారాయణ, వీర భద్రచారి, గోలేం వెంకటేష్, ఈర్ల విశ్వేశ్వర్ రావు, సిందం శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళన


ధాన్యం తిరిగి కాంటా వేస్తున్న రైతులు

దహెగాం, మే 14: దహెగాం మండలం ఒడ్డుగూడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మధునయ్య, రౌతు శంకర్, చంద్రయ్య మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో నిర్వహకులు మోసానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. సమీపంలోనే ప్రైవేటు వ్యాపారులు కాంటా చేస్తున్న చోటికి వెళ్లి కొనుగోలు కేంద్రం నిర్వహకులు వేసిన బస్తాలు తిరిగి కాంటా వేసి పరిశీలించారు. దీంతో ఒకటి నుంచి రెండు కిలోల వరకు మోసాలకు పాల్పడుతున్నట్లు రైతులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ చేరుకుని తూకంలో కోల్పోయిన ధాన్యంను తిరిగి ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.